
మణిమహేష్
మరి తొమ్మిది
యాత్రాకథనాలు
దాసరి అమరేంద్ర

**MANIMAHESH MARI TOMMIDI**
(Travel Essays in Telugu)
Dasari Amarenndra

© Dasari Amarendra

**First Edition: January 2018**

**Dasari Amarendra**
A-301, Shivam Apartments, Plot 14, Sector 12,
Dwaraka, New Delhi - 110078
9818982614, damarendra53@gmail.com

*Publisher*
**Aalambana Prachuranalu**
HIG 85, APHB Colony, Balaji Nagar, Kukatpally,
Hyderabad - 500 072. Phone: 040 23055904

*Composed and Designed*: Kolluri Soma Sankar
Cover Photo: Author
*Copies*
**Publisher & All Leading Book Shops**
in Telangana & Andhra Pradesh

eBook: **www.kinige.com**

Printed at:
**Rainbow Print Pack,**
Ameerpet, Hyderabad 500016
Ph: 040-23731620, 23741620
₹ **100/- $8**

## ఇందులో...


మీతో ఒకమాట iv

****

01. మణిమహేష్ 09
02. ఆ ముప్ఫై గంటలు 21
03. రెండు ప్రయాణాలు – ఒక ప్రయోగం 34
04. హంపీ నడకలు 54
05. హొన్నెమరడు 64
06. కోనసీమ పొలిమేరలు 72
07. ప్రయాణాల 'రహస్యం' 84
08. సుహృల్లేఖ 99
09. స్వప్నయానం 107
10. వాళ్లు... 118

# మీతో ఒకమాట

ఈ పుస్తకం మీ చేతుల్లో ఉంది.

ఒకసారి తిరగెయ్యడమో పూర్తిగా చదివెయ్యడమో చేస్తారు మీరు.

ఒక సంచారి చేసిన వందలాది ప్రయాణాల్లో కొన్నింటికి మాత్రమే అతడు అక్షరరూపం ఇచ్చాడు. మళ్ళీ ఆ కొన్నిటిలో ఏరి కూర్చిన యాత్రాకథనాల సుమమాలిక ఈ 'మణిమహేష్ – మరి తొమ్మిది'.

***

నా ప్రయాణాల వయసు దాదాపు అరవై ఏళ్ళు.

ఆరేళ్ళ వయసులో కృత్తివెన్ను తిరనాళ్ళకు మైళ్ళ తరబడి నడిచి వెళ్ళడం గుర్తుంది. పీచుమిఠాయి, జీళ్ళు, రంగులరాట్నం, పావలా తిరనాళ్ళ ఎలవెన్సు, కాళ్ళనెప్పులు – ఇంకా గుర్తే. విజయవాడ క్లాసు పిల్లలమంతా కొండపల్లి పిక్నిక్‌కి వెళ్ళడం, కొండ ఎక్కడం, కోట శిథిలాలు చూడడం – మరో మంచి జ్ఞాపకం.

1965 వేసవి సెలవల్లో నాలాంటి మరి ఇద్దరితో కలిసి రోజుకొక కొండ చొప్పున ఊళ్ళో నాలుగు దిక్కులా ఉన్న కొండలన్నీ మండుటెండలో ఎక్కిరావడం ఇప్పటికీ సజీవంగా మిగిలిన జ్ఞాపకం.

అలా సంచారం జీవితంలో భాగమయింది. 1975లో ఉద్యోగ రీత్యా ఢిల్లీ చేరాక యమున, గంగ, హిమాలయాలు, వింధ్యపర్వతాలు, అడవులు, మంచుకొండలు, ట్రెక్కింగులు, మోటారుసైకిలుపై ప్రయాణాలు – 'నింగే నీకు హద్దురా' అనిపించింది. అదే ఒరవడిలో అడుగును అటు యూరప్, ఇటు ఆస్ట్రేలియాల వేపు మళ్ళించాను. ఈమధ్య మూడేళ్ళ వ్యవధిలో దాదాపు ఏడాది పాటు అమెరికా అంతా తిరిగాను.

ప్రయాణాలతో పాటు సాహిత్యమూ నా అభిమాన విషయం. గత పాతిక ముప్ఫై ఏళ్ళుగా నాకు తోచినదీ, మనసును కదిలించినదీ రాస్తున్నాను. నా మొట్టమొదటి రచన యూరప్‌లో తిరిగిన 'మూడు నగరాలు' గురించిన ట్రావెలాగ్ అవడం యాదృచ్ఛికం కాదు.

***

మనిషి సంచరించడం మొదలుపెట్టి ఎన్నాళ్ళయి ఉంటుంది?

# మణిమహేష్!

“అమరేంద్రాజీ.. ఆగస్టు చివర్లో మణిమహేష్ యాత్ర ప్లాన్ చేస్తున్నాం. మీరు తప్పకుండా రావాలి” జులై మొదటివారంలో ఫోను చేశాడు మా ఢిల్లీ బీఈఎల్ సహోద్యోగి సంజయ్ అగర్వాల్. ఇరవై ఏళ్ళ పరిచయం. అతనికీ నాలాగే ట్రెక్కింగ్ అంటే ఆసక్తి.

“తప్పకుండా.. నన్ను లెక్క వేసుకో.. కానీ ఓ మాట చెప్పు. అక్కడ గుర్రాల సదుపాయం ఉందా?” ముందు జాగ్రత్త కోసం అడిగాను. ఉందన్నాడు. ఇలా గుర్రాల కోసం తాపత్రయపడడం యాత్రా స్ఫూర్తికి విరుద్ధం. కానీ ఆ మధ్య షష్టిపూర్తి కానుకగా ప్రకృతి మోకాలి నెప్పులు ప్రసాదించింది. మే నెలలో ఓ మూడువారాల ఫిజియోథెరపీ తర్వాతే కాళ్ళు కొంచెం చెప్పిన మాట వింటున్నాయి. ‘ఇహ ట్రెక్కింగులకు చరమగీతం పాడాలేమో’ అనుకుంటున్న సమయంలో ఈ ప్రలోభపు ఆహ్వానం!

నెట్‌లోకి వెళ్లాను. ఢిల్లీ నుంచి పఠాన్‌కోట్, చంబాల మీదుగా 670 కిలోమీటర్లు వెళితే హిమాచల్‌ప్రదేశ్ లోని భర్‌మౌర్ అన్న చిరుపట్టణం వస్తుంది. మరో పదిహేడు కిలోమీటర్లు రోడ్డున వెళితే హడ్‌సర్ అన్న చిరుగ్రామం... అక్కడ్నించి మరో పదమూడు కిలోమీటర్లు కాలినడకన కొండదారుల్లో వెళితే మధ్య హిమాలయాల మధ్యన, సముద్ర తలానికి పదమూడున్నర వేల అడుగుల ఎత్తున ఈ మణిమహేష్ చిరు సరోవరం. దాని పక్కనే ధీరగంభీరంగా పద్దెనిమిదివేల అడుగుల ఎత్తున్న మణిమహేశ కైలాస శిఖరం. శివుని (రెండోదో, పన్నెండోదో) ఆవాసమట. ప్రతి ఏడాదీ జన్మాష్టమి నుంచి పదిహేను రోజులపాటు భక్తులు యాత్రగా వెళ్లిరావడం తరతరాలుగా వస్తోన్న ఆనవాయితీ అట.

***

2013 ఆగస్టు 20 రాత్రి ఎనిమిదిన్నరకు అంతా న్యూ ఢిల్లీ స్టేషన్లో కలుసుకొన్నాం. సంజయ్, అతని భార్య ముక్త, పదమూడేళ్ల కూతురు సంజుక్త, తోడల్లుడు సంజీవ్, ఆయన పన్నెండేళ్ళ కూతురు రూపాంశి, ఇరవై ఏళ్ల సంజయ్ మేనల్లుడు ప్రధి, నేను. వెరసి ఏడుగురం. “ఈ ఉత్తర్ సంపర్క్ క్రాంతి మనల్ని రేపు ఉదయం నాలుగున్నరకు పఠాన్‌కోట్ చేరుస్తుంది. ఓ ఇన్నోవా మాట్లాడి ఉంచాను. పదీ పదకొండుకల్లా భర్‌మౌర్ చేరుకొంటాం. పగలు అక్కడి గుళ్లూ గోపురాలు చూసుకొని సాయంత్రానికి హడ్‌సర్ చేరుకొంటాం... మరుసటి రోజంతా

# ఆ ముప్ఫై గంటలు

"అమరేంద్ర గారూ. మా చిన్నీ పెళ్ళి, నవంబరు 13. అమలాపురం. మీరు తప్పకుండా రావాలి" ఖండాంతరాల నుంచి ఆ 2013 రాత్రి ఎన్వీరావు టెలిఫోన్ పిలుపు.

"తప్పకుండా వస్తాను. నేను రాకుండా ఎలా ఉంటానూ?"

మా స్నేహం వయసు ముప్ఫై ఏళ్ళు. ఓ పదిహేనేళ్ళు ఢిల్లీలో కలసి పనిచేసాం. అతని బ్రహ్మచారి రోజులు, పెళ్ళి, పాప పుట్టడం, అపురూపంగా పెంచడం – అన్నీ మాకు అనుభవమే. అతనిలానే ఆవిడా ఇంజినీరు – ఆకాశవాణిలో. పదిహేనేళ్ళ క్రితం అమెరికాకు వలస వెళ్ళారు. అయినా స్నేహం నిరాఘాటంగా కొనసాగుతోంది.

పెళ్ళి అంటే ఎగిరి ఒక గంతు వెయ్యాలి. కానీ అమలాపురంలో అనగానే రెండు గంతులు వేసాను. కారణం ఉంది. కాకినాడలో సుమారు ఆరేళ్ళు చదువు కోసం ఉన్నా, కోనసీమతో దాదాపు పరిచయం లేనట్టే. మరి అమలాపురం అంటే కోనసీమ కేంద్రబిందువు గదా! ఈ పెళ్ళి సందర్భంగా నలభై ఏళ్ళనాటి లోటును పూరించుకోవచ్చునన్న ఆలోచన ఆ రెండో గంతుకు కారణం.

అనువైన రైలు పట్టుకొని పన్నెండు మధ్యాహ్నం విజయవాడ చేరడం, ఓ పూట అక్కడ ఫ్యామిలీ ఫ్రెండ్సుతోనూ, సాహితీ మిత్రులతోనూ గడిపి రాత్రి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ పట్టుకోవడం, ఉదయం రైలు దిగి నర్సాపురం భీమవరం రాజోలు వంటి నాకు తెలియని నా ఊళ్ళలో తలా ఓ రెండు గంటలు గడిపి మధ్యాహ్నానికి అమలాపురం చేరడం, పెళ్ళి సందడి – మిత్రుల్ని కలవడం – తెల్లవారు జామున పెళ్ళి– మర్నాడు కాకినాడ. స్థూలంగా ఇదీ నా ప్రణాళిక.

***

"అలాగాదు. భీమవరం వదిలెయ్యండి. అంతర్వేది అతి ముఖ్యం. తెలుసుగదా – వశిష్ఠ గోదావరి సముద్రంలో కలిసే చోటది. నర్సాపురంలో నదిదాటి అటువేపు సఖినేటిపల్లిలో దిగండి. ఆటోలు ఉంటాయి. మాట్లాడుకోండి. తీరిగ్గా అంతర్వేది చూసి రావడానికి మూడు గంటలు చాలు. అక్కణ్ణించి అమలాపురం బస్సులో మహా అయితే రెండు గంటలు. పన్నెండు కల్లా చేరతారు" నర్సాపురం బాగా తెలిసిన స్నేహితురాలు 'అక్షర' సీత ఇచ్చిన సలహా అది.

# రెండు ప్రయాణాలు - ఒక ప్రయోగం

"యాత్రలకు ధనమూ సమయమూ అవరోధాలు కావు. భాష, భద్రత, రక్షణ అధిగమించలేని సమస్యలు కానే కావు."

***

ఇలాంటి ప్రయోగాలు చేసినవాళ్ళు ఇంతకుముందు ఉండివుంటారా?!

నిస్సందేహంగా!!

పాతికేళ్ళ క్రితం ఓ ఢిల్లీ పెద్దాయన వందేవంద రూపాయల్లో తాను హిమాలయాల్లో రెండురోజులపాటు చేసిన ముప్ఫై కిలోమీటర్ల ట్రెక్ గురించి రాశాడు. అది మనసులో నిలిచిపోయింది. 'నేనూ అలా చెయ్యాలి!' అన్న ఆకాంక్షగా పరిణమించింది.

సిమ్లాతో నా పరిచయం వయస్సు నలభై రెండేళ్ళు. 1975లో ఢిల్లీ చేరాక చేసిన మొదటి ప్రయాణాల్లో సిమ్లా ఒకటి. వింతలూ విశేషాల కోసం ప్రయాణాలు చేసిన దశలో పదేళ్ళ పాటు కనీసం ఆరేడుసార్లు సిమ్లా వెళ్ళాను. 1984లో నా దృష్టి ప్రకృతి ట్రెక్కింగుల మీదకు మళ్ళాక సిమ్లా ఆకర్షణ పోయింది. 'ఏముందీ... రోడ్లు, షాపులు, టూరిస్టులు, రెస్టారెంట్లు, హడావుడి– దానికోసం వెళ్ళి అన్ని ఇబ్బందులు పడాలా?!' అన్న చిన్నచూపు. వెళ్ళడం మానేశాను. ఒకటి రెండుసార్లు ఇతరుల కోసం వెళ్ళినా ముళ్ళ మీద కూర్చున్నట్టు ఉండేది.

ఫిబ్రవరి 2015లో పూణె స్నేహితులు ఫణిబాబు - సూర్యలక్ష్మిలకు సిమ్లా మంచు చూపిస్తానని పిలిచి తీసుకెళ్లాను. నా దగ్గర ఉన్న అవుట్‌లుక్ పత్రికవాళ్ల 'ట్రెకింగ్ హాలిడేస్ ఇన్ ఇండియా' అన్న పుస్తకంలో సిమ్లాలో నడకల అవకాశాల గురించి నాలుగయిదు పేజీలున్నాయని హఠాత్తుగా గుర్తొచ్చింది. పుస్తకం తిరగేశాను. సిమ్లా పరిసరాల్లో తిరిగిన దారిన తిరగకుండా కొండలూ అడవుల మధ్య కనీసం నలభై కిలోమీటర్లు తిరిగి రావచ్చని ఆ పుస్తకం చెప్పింది.

ఊపొచ్చింది. వాళ్ళకు సిమ్లా నగరమూ కుఫ్రీలోని మంచూ చూపిస్తూ చూపిస్తూనే వాళ్ళు సేదదీరుతున్న సమయాల్లోనూ ఇంకా మేలుకోని ఉదయం పూటల్లోనూ ఆ అవుట్‌లుక్ దారుల్లో పదీపదిహేను కిలోమీటర్లు తిరిగాను. కామ్నాదేవి పర్వతం, సమ్మర్‌హిల్ ప్రాంతం, గ్లెన్ మైదానం– నా కొత్త ఆవిష్కరణలు. సిమ్లా అంటే సరికొత్త గౌరవం పుట్టుకొచ్చింది. 'మిగిలిన పాతిక కిలోమీటర్లూ

# హంపీ నడకలు

'హంపీ వెళ్ళాలి... రాయలు నడయాడిన సీమను చూడాలి' అన్న కోరిక ఏనాటిదీ? నలభై ఏళ్ళ నాటిది.

1962లో చరిత్ర పాఠం... ఆ సమయంలోనే ఘంటసాల 'శిలలపై శిల్పాలు చెక్కినారు' అని పాడటం... '79లో ఓ కన్నడ మిత్రుడు హంపీ అందాలను పరవశంగా వివరించడం... ఆనాడు మొక్క మొలిచిన కోర్కె కాలక్రమాన నలభయ్యేళ్ళ మానయి కూర్చుంది! మొగ్గ తొడిగిన ఊహ, రెక్కల కోసం తహతహలాడింది.

నాలుగేళ్ళ క్రితం ఉద్యోగరీత్యా బెంగుళూరు బదిలీ అయి వచ్చినప్పుడు కాళ్ళూ మనసూ పదపదలెమ్మన్నాయి. వచ్చిన నాలుగో నెలలోనే – ఓ శనీ, ఆదివారాలు – ముహూర్తం నిర్ణయించాను.

హంపీ గురించి వివరాలు సేకరించాను. చరిత్ర మరోసారి పునశ్చరణ చేశాను. మ్యాపులు సంపాదించి పరీక్షించాను. రెండ్రోజులు ఎలా గడపాలీ అన్న విషయం మీద ఒక అవగాహన కుదిరింది. నిర్దిష్టమైన ప్రణాళిక మనసులో రూపొందింది.

ఓ ఏప్రిల్ నెల శుక్రవారం రాత్రి బెంగుళూరు హంపీ ఎక్స్‌ప్రెస్ ఎక్కాను. ఉదయం ఏడింటికల్లా హొస్పేటలో – మన భాషలో కొత్త పేట అనాలి – దిగాను.

***

పల్లెటూరి వాతావరణం. మట్టి రోడ్లు. ఓ కిలోమీటరు నడవగా పట్నం వాసనలు. కనిపించిన మొట్టమొదటి హోటలే – అన్ని కనీస సదుపాయాలతో ఉంది – నచ్చింది. దిగాను.

హొస్పేట నుంచి హంపీ పన్నెండు కిలోమీటర్లు. 1336లో హరిహర బుక్కరాయళ్ళు విద్యారణ్యస్వామి ప్రోత్సాహంతో స్థాపించిన విజయనగర సామ్రాజ్య రాజధాని హంపీ. పదహారో శతాబ్దం పూర్వపాదంలో ఆంధ్ర భోజుడు తిరుగాడిన స్థలం హంపీ. అప్పటి ఆ నగరపు శిల్పాలూ, శిథిలాలూ ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులనూ, పర్యాటకులనీ ఆకర్షిస్తున్నాయి. తుంగభద్ర ఒడ్డున అనేక చదరపు మైళ్ళ మేర విస్తరించి ఉన్న ఆ శిథిలాలూ, కట్టడాలూ, ఆలయాలు 'ప్రపంచపు వారసత్వ సంపద'గా యునెస్కో వారి గుర్తింపు పొందాయి.

# హొన్నెమరడు

బెంగుళూరు నుంచి 'హొన్నెమరడు' దాదాపు నాలుగు వందల కిలోమీటర్లు. అది షిమోగా జిల్లాలో ఉంది. బెంగుళూరు నుంచి షిమోగాకు ఓ రాత్రి రైలు ప్రయాణం. అక్కడ్నించి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న తలగొప్పకు నారోగేజ్ రైలు ఉంది. అదో మూడున్నర గంటలు. తలగొప్ప నుంచి కొండలు, అడవులు మధ్య ట్రెక్కింగ్ చేసుకుంటూ మరో పది కిలోమీటర్లు సాగితే హొన్నెమరడు చేరతాం. అక్కడ ఒక అడ్వెంచర్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. దానిని చూడాలనీ, రెండు మూడు రోజులు గడపాలనీ మా కోరిక. బెంగుళూరులో డబ్బు కడితే అక్కడకు వెళ్ళాక అన్నీ ఆ ఇన్‌స్టిట్యూట్ వాళ్ళే చూసుకుంటారు.

2003 ఆగస్టు పద్నాలుగు రాత్రి మరో యిద్దరు స్నేహితులతో కలిసి హొన్నెమరడు బయలుదేరాను. బెంగుళూరు స్టేషన్లో బండి రాత్రి 11 గంటలకు బయల్దేరింది. బండి నిండా శివమొగ్గ వాతావరణం. మన తెలుగుదేశంలో కూడా విభిన్న ప్రాంతాలకు చెందిన మనుషుల విభిన్న రూపురేఖలూ, భాషా యాసా విలక్షణంగా కనిపించినట్టే కర్నాటకలోనూ ఒక్కో ప్రాంతం మనుషులు ఒక్కో రీతిలో కనిపిస్తారు. మా బోగీలో ఆ వివరం స్పష్టంగా కనబడింది.

***

ఉదయం అయిదు గంటల కల్లా షిమోగా చేరాం.

చీకటి చెదురుతున్న క్షణాలలో షిమోగా – తలగొప్ప రైల్‌కార్ బయల్దేరింది. అప్పటికే ముగ్గురమూ మేం గడపబోతున్న మూడు రోజుల సాహసయాత్రా కలల మత్తులోకి వెళ్ళిపోయి ఉన్నాం. పక్కన ఉన్న చిట్టడవులు మహారణ్యాలుగానూ చిరుకొండలు మేరువుల్లానూ పంటకాలువలు గంగాగోదావరుల్లానూ పచ్చని పొలాలు హిమాలయాల పచ్చికబయళ్ళలానూ కనిపించడం మొదలుపెట్టాయి.



# కోనసీమ పొలిమేరలు

సుమారు నలభై ఏళ్ళ క్రితం - కాకినాడ వదిలి ఉద్యోగం కోసం ఢిల్లీ నగరం చేరినప్పుడు చేసిన మొట్టమొదటి పని - ఎర్రకోట, కుతుబ్‌మీనార్ వంటి వాటిల్ని ఒకటికి రెండుసార్లు చూడడం. అలా వెళ్ళినప్పుడు తీసిన ఎర్రకోట ఫొటోలను చూసి నాతో పాటు కొత్తగా ఉద్యోగంలో చేరిన సహచరుడు - "అరెఁ! ఇదెక్కడి ఫొటో? చాలా బావుందే!" అని అడిగాడు.

అతను ఢిల్లీలో పుట్టి పెరిగినవాడు. ఎర్రకోట ఎదురుగా సాగే చాందినీచౌక్ నివాసి. పక్కనున్న ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన మనిషి...

"రెడ్‌ఫోర్ట్. ఒకప్పుడు నెమలి సింహాసనం అలంకరించిన వేదిక ఇది" చెప్పాను. అక్కడ పుట్టి పెరిగి పక్కనే ఉన్న చరిత్ర విషయంలో అంత నిర్లిప్తంగా ఎలా ఉండగలిగాడా అని ఇప్పటికీ ఆశ్చర్యపడుతూనే ఉంటాను.

***

అతన్ని అనడం ఎందుకూ? అలాంటి 'బ్లయిండ్ స్పాట్స్' నాలోనూ ఉన్నాయి.

"ఏవిటీ? కాకినాడలో అయిదేళ్ళ పై చిలుకు ఉన్నారు... దాక్షారామం చూడలేదా? కోటిపల్లి గోదావరి? ఫ్రెంచితనపు యానాం? అన్యాయం! మళ్ళీ ప్రపంచమంతటా తిరిగానంటారు" మందలించారో ఏడాది క్రితం మిత్రులు, రచయిత వాడ్రేవు వీరలక్ష్మీదేవి. నిజమే. అవన్నీ చూద్దాం చూద్దాం అనుకుంటూనే దశాబ్దాలకు దశాబ్దాలు గడిచిపోయాయి!!

"కాకినాడ రండి. నేను తీసుకువెళతాను. వాటితో పాటు మంచి మనుషుల్నీ చూపిస్తాను. పల్లిపాలెం అనే ముచ్చటైన పల్లెటూరు చూపిస్తాను. రండి" ఆహ్వాన అభయహస్తం ఇచ్చారు వీరలక్ష్మి - వరాలిచ్చే లక్ష్మిలా.

వెళ్ళాం. 2013 ఫిబ్రవరిలో...

***

కాకినాడలో బయల్దేరి దాక్షారామం, అక్కడ్నించి కోటిపల్లి, పల్లిపాలెం, ఆపై యానాం, తిరిగి కాకినాడ వస్తూ కోరింగ మడ అడవులు... సాయంత్రానికి కాకినాడ చేరడం - స్థూలంగా ఇదీ మేం అనుకున్న కార్యక్రమం. అంతా కలసి

# ప్రయాణాల 'రహస్యం'

"మీరు ఎందుకింత విరివిగా ప్రయాణాలు చేస్తున్నారూ?" హఠాత్తుగా అడిగారు రామలక్ష్మి. ఊహించని ప్రశ్న. తత్తరపడ్డాను.

ఆ ప్రశ్న వెనకాల చాలా నేపథ్యముంది.

వివినమూర్తి రామలక్ష్మిలతో నా పరిచయం పదిహేనేళ్లనాటిది.

ప్రయాణాలతో నా పరిచయం వయస్సు దాదాపు ఏభై ఏళ్లు.

రామలక్ష్మికి నా ప్రయాణాల పిపాస బాగా తెలుసు. కారుల్లోను, రైళ్లల్లోను, కాలి నడకన, స్కూటర్ల మీద నేను తరచూ చేసే ప్రయాణాల గురించి ఆవిడకు బాగా తెలుసు. అయినా ఎప్పుడూ వెయ్యని ప్రశ్న ఆ ఫిబ్రవరిఉదయాన అడిగారు. ఆ ప్రశ్న వెనక నెలక్రితం నేను చేసిన పదకొండురోజుల, ఇరవైఎనిమిది వందల కిలోమీటర్ల దక్షిణభారత స్కూటర్ల యాత్ర తప్పక ఉండి ఉండాలి.

***

ప్రతి ఫిబ్రవరిలోనూ శ్రీకాకుళం *కథానిలయం* వార్షికోత్సవాలు రెండు రోజుల పాటు జరుగుతాయి. నేను వెళుతూ ఉంటాను. శ్రీకాకుళంలో సాహితీ మిత్రులు రామలక్ష్మి వివినమూర్తులు నా అతిథేయులు.

2015 ఫిబ్రవరిలో వార్షికోత్సవాలు ముగిసాక మరో రెండు రోజులు శ్రీకాకుళంలో ఉండిపోయాను. ఆ చుట్టు పక్కల ప్రదేశాలను తీరిగ్గా తిరిగి చూడాలని నా కోరిక. మొదటి రోజు ఓ ఏక్టివా స్కూటర్ సంపాదించి అక్కడి *శ్రీముఖలింగం, తేలినీలాపురం పక్షిధామం, వంశధార నది*, ఆయా గ్రామసీమలూ, కొండాకోనలూ, చెట్టుచేమలూ, పిల్లాపెద్దలను పలకరిస్తూ... ఎండను లెక్క చెయ్యకుండా 'చెడదిరిగి' వచ్చాను. ఆనాటి నా ప్రయాణపు విశేషాలను రామలక్ష్మి వివినమూర్తిలతో రాత్రి భోజనాలు ముగిసాక పంచుకొంటోంటే రామలక్ష్మి పై ప్రశ్న సంధించారు.

ప్రయాణాలు ఎందుకు అన్న విషయం గురించి చాలాసార్లు ఆలోచించిన మాట నిజం. నాతో నేను చర్చించుకొన్నమాట నిజం. తర్కించుకొన్నాను. ఎన్నెన్నో, ఏవేవో సమాధానాలు... అంతగా సంతృప్తి కలిగించని సమాధానాలు. నాకున్న సమయంలో కనీసం మూడో వంతును ప్రయాణాల కోసం ఎందుకు వినియోగిస్తున్నానా అన్న ప్రశ్నకు నాకే స్పష్టమైన సమాధానం దొరకని పరిస్థితి.

# సుహృల్లేఖ

ఢిల్లీ

25 ఫిబ్రవరి 2000

ఆదినారాయణగారూ,

మీ ఉత్తరం అంది నెల దాటింది. వెంటనే జవాబు రాయలేదు– కారణం ఉంది.

నిన్ననే నేనూ, ఇక్కడి మిత్రుడు కోటిరెడ్డీ కోటీశ్వరిని చూసి వచ్చాం. ఆమెను చూసి వచ్చాకే మీకు రాయడం బావుంటుందని ఇంతకాలం ఆగాను.

మీ *భ్రమణకాంక్ష* పుస్తకం అనేక విధాలుగా విలక్షణంగా వుంది. మీకు తెలిసో తెలియకో ఆ పుస్తకంలో మీరు ఎంచుకొన్న మూడు కథనాంశాలూ మానవ జీవితాలలోని మూడు ముఖ్యమైన విషయాలకు ప్రతీకలు.




ముందు 'ఏటి ఒడ్డున ప్రయాణం' దగ్గరకు వద్దాం. మనిషి మనస్తత్వం మీదా, జీవనసరళి మీదా – అతని చిన్ననాటి రోజులూ ఆ చిన్నతనం గడిపిన ప్రదేశాలూ పరిసరాలూ గాఢమైన ముద్ర వేస్తాయన్న సంగతి మనందరికీ తెలుసు. తన పరిసరాలలోని ప్రకృతి గురించిన జిజ్ఞాసా కుతూహలం ప్రతి పిల్లాడికీ అతి సహజం. ప్రతి చిన్న విషయమూ అద్భుతంగా కనిపించే వయసది. ఇహ ఆ పిల్లాడి బాల్యం నదులూ, వాగులూ, పొలాలూ, సముద్రాల సరసన సాగినట్టయితే అతగాడి అబ్బురాలకు అంతే ఉండదు. కానీ మనలో చాలామంది అలాంటి 'చిన్నతనపు' కుతూహలాల నుంచి ఎదిగి పెరిగి పెద్దయిపోతారు! ఆ ఎదుగుదల శ్రుతి మించి తన మూలాల నుంచే మనిషి తనను విడగొట్టుకొంటోన్న సాంఘిక నేపథ్యంలో ఉన్నాం మనం! మూలాల నుంచి విడివడి దూరతీరాలకు ఎగిరిపోవడమే జీవనాభ్యుదయం అనుకొనేంత విపరీత పరిస్థితుల్లో ఉన్నాం మనం. కానీ– పెరిగి పెద్దయినాక కూడా తన పరిసరాలూ, వాతావరణమూ, జ్ఞాపకాలూ వెంటాడిన మనిషి– ఏటి ఒడ్డున ప్రయాణాలు చేస్తాడు. తన చిన్నతనం గడిపిన *గుండ్లకమ్మ* నదీమూలం ఎక్కడుందో

# స్వప్నయానం

ఎప్పటిదో కోరిక – ఓసారి అమెరికా వెళ్లిరావాలని.

గత ముప్ఫై నలభై ఏళ్లలో మూడు నాలుగుసార్లు అవకాశాలు చివరిదాకా వచ్చి చేజారిపోయాయి. సమయమూ సందర్భమూ 2015 వేసవిలో కలిసి వచ్చాయి. మా పాప అపూర్వ గ్రాడ్యుయేషన్ ఉత్సవం... డరమ్, డ్యూక్ యూనివర్సిటీ, నార్త్ కరోలినా.

రిటైరయిన నాకు సెలవు సమస్యలేదు గాబట్టి ఒక్క గ్రాడ్యుయేషన్ ఉత్సవం చూడటమే గాకుండా మొత్తం దేశమంతా తిరగాలని అనుకొన్నాను. జూలై మొదట్లో జరిగే తానా కన్వెషన్‌కు వెళ్ళి, కొన్ని కొన్ని రోజులు మిత్రులతో చికాగో డెట్రాయిట్లలో గడిపి, జూలై ఇరవయ్యో తారీఖు నుంచి ఓ ఏభై రోజులపాటు – విమానమన్నది ఎక్కకుండా – దేశపు నాలుగు మూలలూ చూసి రావాలని ప్రణాళిక వేసాను. అందులో ప్రథమపాదం – చికాగో నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వరకూ రైలు ప్రయాణం. 2500 మైళ్లు. ఏభై నాలుగు గంటలు.

***

ఏమ్‌ట్రాక్ రైలు బండి. బాగా ముందే కొనుక్కొన్నాను గాబట్టి 190 డాలర్లకే టికెట్టు.



# వాళ్లు...

ప్రయాణాలంటే వింతలూ విశేషాలే కాదు.

ప్రకృతీ పరవశమూ మాత్రమే కాదు.

మనుషులు... మనుషులు... మనలాంటి మనుషులు!!

✳✳✳

మూడు నాలుగేళ్ల క్రితం సంగతి.

ఢిల్లీ నుంచి ఇరవైరెండు గంటల ప్రయాణం తర్వాత బెజవాడలో రైలు దిగాను. బయటకొస్తే ఆటోలు... ఆటోలు... ఒకటీ అరా రిక్షాలు, టాక్సీలు.

"ఎంతా?" రోకళ్లపాలెం గులాబీ తోటకు అడిగాను.

"వంద" సూటి సమాధానం.

"మూడు కిలోమీటర్లు కూడా లేదు, వంద మరీ ఎక్కువ!" బ్యాక్‌ప్యాక్ సర్దుకుంటూ ముందుకు కదిలాను.

"ఎంతిస్తారూ..." అంటోన్న ఆటో మనిషిని వినిపించుకోకుండా ముందుకు సాగాను. స్టేషను ప్రాంగణం దాటి రోడ్డు మీదకు చేరాక మరో ఆటో వచ్చి పక్కన ఆగింది. అడిగాను. "ఏభై" అన్నాడు. బేర కుతూహలంతో "నలభయ్యే గదా..." అన్నాను. 'ఎక్కండి' అన్నట్టుగా అతని హావభావాలు. ఎక్కాను. ఎక్కడో అనుమానం - తక్కువ ఇస్తున్నానా - అని. దాన్ని కప్పిపుచ్చుకొనే ప్రయత్నమనుకొంటాను... "అంతా కలసి మూడు కిలోమీటర్లు కూడా లేదు. అసలు నలభయ్యే ఎక్కువ. ఏభై అడగడమేంటీ..." సణిగాను.

"సార్, నేను మాట్లాడకుండా ఒప్పుకున్నాగదా, మళ్లా ఎందుకా విషయం?" మృదువుగా మందలించాడు. చాలామంది ఆటో మనుషుల గొంతులో వినపడని సంయమనం అతని మాటలో కనిపించి నన్ను ఆకర్షించింది. మందలింపులోంచి వెంటనే తేరుకొని అతన్ని మాటల్లో పెట్టాను.

"మీది ఈ ఊరేనా? ఎప్పట్నించీ ఆటో నడుపుతున్నారూ?"

"దగ్గరే, ముస్తాబాద. నాలుగేళ్లయింది..."

నాలుగేనా? చూస్తే ముప్పై దాటిన మనిషిలా ఉన్నాడే...

"చదువుకొన్నారా? ఏమన్నా ఉద్యోగం చేశారా? లేకపోతే ముందునుంచీ ఆటోయేనా?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manimahesh+Mari+Tommidi**

* * *